



# ప్రతి ఇంట్లో రక్త దాతలు ఉండాలి

## ఆర్టీసి ఎండీ వి.సి సజ్జనార్

**కొత్తగూడెం, అక్టోబర్29(కెరటం ప్రతినిధి)**

యంగ్ ఇండియన్ బ్లడ్ డోనర్స్ క్లబ్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిన్న హైదరాబాద్ లోని పొట్టి శ్రీరాములు తెలుగు విశ్వవిద్యాలయం ఆడిటోరియం లో అన్ని రాష్ట్రాలలో అన్ని రంగాల్లో విశిష్ట సేవలు అందించే వారికి యంగ్ ఇండియన్ 2024 జాతీయ స్థాయి అవార్డులు ఇవ్వడమైనది. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న తెలంగాణ ఆర్టీసి ఎండీ వి.సి సజ్జనార్ మాట్లాడుతూ, మనకు అవసరమైనప్పుడు రక్త దాతల కోసం ఎదురు చూడడం కాదు, మన




ఇంట్లో కూడా రక్త దాతలను తయారు చేయాలని , సహాయం తీసుకోవడమే కాదు తిరిగి సహాయం



చేయడం కూడా నేర్చుకోవాలని పిలుపునిచ్చారు. సమాజం పట్ల బాధ్యత గా ఉండాలని, యువత చెడు వ్యసనాలను దూరంగా ఉండాలని, ప్రకృతిని కాపాడుకోవాలని అన్నారు. అన్ని రాష్ట్రాలలో విశిష్ట సేవలు అందించే వారిని ఒకే వేదికపై తీసుకొచ్చి వారిని సన్మానించడం గొప్ప విషయమని సంస్థ వ్యవస్థాపకులు బాలును అభినందించారు .ఈ కార్యక్రమంలో టిజివోస్ స్టేట్ ప్రెసిడెంట్ ఏలూరి సాంబశివరావు, ఫౌండేషన్ ముఖ్య సలహదారు వెంకట పుల్లయ్య, సభ్యులు వినోద్ బాలు, నరేష్, శ్రీరామ్, మహేందర్ రెడ్డి, అయ్యప్ప ప్రసాద్, సయ్యద్, మేడిది వేంకటేశ్వర రావు, కన్నా, నరేష్, తదితరులు పాల్గొన్నారు.






# ఓబీసీ ఎంటర్‌ప్రెన్యూర్‌షిప్‌ను ప్రోత్సహించాలి

**- ఓబీసీ పార్లమెంటరీ కమిటీ చైర్మన్ గణేష్ సింగ్ కి వినతి**

**హైదరాబాద్, అక్టోబర్29(కెరటం ప్రతినిధి)**

భారత్‌లో ఓబీసీ ఎంటర్‌ప్రెన్యూర్‌షిప్‌ను ప్రోత్సహించాల్సిన అవసరం ఉందని ఓఎఫ్ఐసీసీఐ సంఘానికి చెందిన కార్యదర్శులు, సభ్యులు 'ఇండియన్ చాంబర్స్ ఆఫ్ కామర్స్ అండ్ ఇండస్ట్రీ ఓబీసీ సమాఖ్య' అధ్యక్షులుబీ మరియు రామ మోహన్ మన మాస, ఎంఆర్ఎం గ్రూప్ సీఎండీ, ఓఎఫ్ఐసీసీఐ చైర్మన్ %డ% వ్యవస్థాపకుడుబీ ఆధ్వర్యంలో ఈరోజు తాజ్ కృష్ణలో ఓబీసీ పార్లమెంటరీ కమిటీ చైర్మన్ గణేష్ సింగ్ ను కలిసి వినతి పత్రం అందజేశారు. అనంతపురం ఎంపీ అంబికా జీ లక్ష్మీనారాయణ వాల్మీకి కూడా ఉన్నారు. ఈ సందర్భంగా ఎంపీ మాణికమ్ ఠాగోర్ ఓఎఫ్ఐసీసీఐ ప్రయత్నాలను అభినందించారు. కలిసిన వారిలో ఓఎఫ్ఐసీసీఐ కార్యవర్గ సభ్యులు ప్రభాకర్ యాదవ్, జీ శ్రీధర్ తదితర సభ్యులు ఉన్నారు. ఈ వినతి పత్రంలో భారత వాణిజ్య, పరిశ్రమల మండలిలో ఓబీసీ సమాఖ్య తరపున వ్యాపారవేత్తలు ఎదుర్కొంటున్న కొన్ని కీలక సమస్యలను మీ దృష్టికి తీసుకురావాలను కుంటున్నామని తెలిపారు. ఈ సవాళ్లు సమానమైన అవకాశాలు కల్పించడంలోనూ వ్యాపారాలను అభివృద్ధి చేయడంలోనూ జాతీయ ఆర్థిక వ్యవస్థకు తోడ్పడడంలోనూ ఆటంకంగా ఉన్నాయన్నారు. సమస్యలు పరిష్కరించడానికి తక్షణం చర్యలు తీసుకోవాల్సిందిగా కోరారు.

# సురక్షితమైన ఆనందదాయక దీపావళి కొరకు ఎల్వి ప్రసాద్ ఐ ఇన్స్టిట్యూట్ నుంచి జాగ్రత్తలు

**హైదరాబాద్, అక్టోబర్29(కెరటం ప్రతినిధి)**



అందరికీ ఆనందదాయక, సమృద్ధివంతమైన, ముఖ్యంగా సురక్షితమైన దీపావళి శుభాకాంక్షలు. టపాకాయల మెరుపులతో కూడిన వేడుకలకు ఇది సమయం. వేడుకలకు మనం సిద్ధమవుతున్నప్పుడు, మన వేడుకలు సురక్షితంగా ఉండేలాగా చూసుకోవడం చాలా ముఖ్యం. బాధ్యతాయుతంగా జరుపుకోవడంనుంచే భద్రత వస్తుంది! "ఉత్సాహంగా, కలిసి కట్టుగా వేడుకలు జరుపుకునే సమయంగా దీపావళి మనందరి హృదయాలలో ప్రత్యేక స్థానాన్ని కలిగి ఉంది. దీపాలు, టపాసులు, మరియు కుటుంబాల కలయికల ఉత్సాహంతో పాటు కొన్ని జాగ్రత్తలు మన వేడుకలు అందరికీ ఆనందంగా, సురక్షితంగా ఉండేటట్లు నిర్ధారిస్తుంది," అన్నారు డా శాలినీ సింగ్, కన్సల్టెంట్ ఆఫ్థల్మాలజిస్ట్, ఎల్విపిఇఐ కల్లం అంజిరెడ్డి ప్రాంగణం, హైదరాబాద్.

**కంటికి గాయమయితే చేయవలసినవి మరియు చేయకూడనివి.. చేయవలసినవి..**

**1.వెంటనే వైద్య సహాయం పొందండి:** వీలయినంత త్వరగా గాయపడిన వ్యక్తిని నేత్ర సంరక్షణా నిపుణుని వద్దకు లేదా ఎమర్జెన్సీ గదికి తీసుకురండి.

**2.కంటిని మృదువుగా కడగండి:** కంటిలో ఏవైనా నలకలుంటే, శుభ్రమైన నీరు లేదా సెలైన్ ద్రావంతో మృదువుగా కడగండి. ఏ ఇతర పదార్థాలను ఉపయోగించకండి.

**3.కంటికి రక్షణ కల్పించండి:** వీలయితే, కదలికను లేదా అదనపు గాయాన్ని నివారించడానికి కంటిమీద ఒక శుభ్రమైన పొడి బట్ట లేదా కంటి మాసికను ఉంచండి.

**4.కంటిని మూసి ఉంచండి:** మరింత హానిని నివారించడానికి గాయమయిన కంటిని మూసి ఉంచండి.

**5.వైద్య సలహాను పాటించండి:** ప్రాథమిక పరీక్ష తరువాత వైద్య నిపుణుడు ఇచ్చిన సూచనలను పాటించండి.

ఎల్విపిఇఐ అత్యవసర స్థితి హెల్ప్‌లైన్ నంబర్లు:
హైదరాబాద్: 040-68102100, 68102848, 7331129653
భుబనేశ్వర్: 0674 2653005, 8763022222
విశాఖపట్నం: 7095031666, 9396712020
విజయవాడ: 0866-6712009, 7095152576
కడప: 08562350600, 9515889641

ఈ అందమైన పండుగని మనం జరుపుకుంటున్నప్పుడు, దానిని బాధ్యతాయుతంగా జరుపుకోవడానికి, వేడుకలను అందరికీ సురక్షితంగా ఉంచడానికి మనం కట్టుబడి ఉందాము. పండుగ మన జీవితాలను సంతోషం మరియు సమృద్ధితో ప్రకాశవంతం చేస్తుందని ఆశిద్దాం. మీ అందరికీ ఆనందకర మరియు సురక్షిత దీపావళి శుభాకాంక్షలు!!